క్లుప్తంగా

క్యూ కడుతున్న ప్రైవేటు స్కూళ్ల బస్సులు



వాహనాలను పరిశీలిస్తున్న ఎంవీఐ

చిత్తూరు రూరల్: చిత్తూరులోని డీటీసీలో శనివారం ప్రైవేటు బస్సులు ఫిట్‌నెస్ పరీక్ష కోసం క్యూ కట్టాయి. ఉదయం కార్యాలయం వాహనాలతో రద్దీగా కనిపించింది. ఎంవీఐలు వాహనాల ఫిట్‌నెస్‌ను పరిశీలించారు. ఆతర్వాతే రోడ్డుపైకి తిప్పేందుకు అనుమతులు ఇచ్చారు.

వాహనాల వేలం



ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్న అధికారులు

గుడిపాల: ఎక్సైజ్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను శనివారం సెబ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అయేషాబేగం గుడిపాల పోలీస్‌స్టేషన్‌లో వేలం వేశారు. 18 ద్విచక్ర వాహనాలను వేలం వేయగా రూ.3,31,000 ఆదాయం లభించిందని చెప్పారు. సెబ్ సీఐ జోగేంద్ర, గుడిపాల ఎస్‌ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ఫోన్ చేయండి

చిత్తూరు కార్పొరేషన్: విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలపై 'ఫ్యూజ్ ఆఫ్ కాల్'కు ఫోన్ చేయాలని ట్రాన్స్‌కో అర్బన్ డివిజన్ ఈఈ పద్మనాభపిళ్లై తెలిపారు. సమస్యలను సిబ్బంది పరిష్కరించకపోయినా, సేవలకు డబ్బులు అడిగినా టోల్‌ఫ్రీ నంబరు 1912 నంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. నగరంలోని మిట్టూరు సెక్షన్ పరిధిలో ఉండే ఏఆర్ టాప్‌లైన్, గూల్సింగ్‌పేట, కొండమిట్ట, మాదాగుడివీధి, పొనియమ్మన్‌వీధి, చర్చివీధి, ప్రాంతాలకు 9440811825, గిరింపేట సెక్షన్ పరిధిలోని బాలాజీనగర్, గౌడుగుమూరు, ఇరువారం, జానకరాపల్లె, శంకరయ్యగుంట, ప్రశాంత్‌నగర్ వాసులు 9440811826, సంతపేట పరిధిలోని డీఐరోడ్డు, హైరోడ్డు, జెండామాను, మార్కెట్‌వీధి, గంగనపల్లె, చవటపల్లె పరంగా 9400811830, కొంగారెడ్డిపల్లె పరంగా కట్టమంచి, లాయర్స్ కాలనీ, ఎస్టేట్, బాపూజీనగర్, వెంగళ్రావు కాలనీ, పోలీసు కాలనీ, బీవీరెడ్డి కాలనీ, లక్ష్మీనగర్ కాలనీవాసులు 9440811827 నంబరును సంప్రదించాలన్నారు. అలాగే పూతలపట్టు పరిధిలో ఆకనంబట్టు, బైటపల్లె, బందార్లపల్లె, బూసిపల్లె, చామంతిపురం, చిటిపిరాళ్ల, ఈసీపల్లె, గొడుగుచింత, కేజీపల్లె, కేఆర్‌పురం, కాలేపల్లె, కొత్తకోట, ఎల్‌కేపూరు, ఎం బండపల్లె, ముత్తిరేవుల, నారాయణపల్లె, పాలకూరు, పేటమిట్ట, పోలవరం, రామాపురం, తానేపల్లె, వావిల్‌తోట, వేపనపల్లెవాసులకు 9440811840, కొత్తపల్లెలో ఏఎల్‌పురం, బి.సముద్రం, సి.బండపల్లె, చీలాపల్లె, చిత్తపార, గుడిపాల, ఎన్.మంగళం, పానాటూరు, పేయనపల్లె, రామాపురం, రెట్టగుంట వాసులు 9440811832, రెడ్డిగుంట పరిధిలో అనుపల్లె, జి.బండపల్లె, ఎల్‌బీపురం, మాపాక్షి, నరిగిపల్లె, ఎస్ఆర్ కండ్రిగ, పెద్దిశెట్టిపల్లె, తుమ్మింద, వైఎస్సార్ నగర్, ప్రశాంత్ నగర్, ఎస్‌సీబీ కాలనీవాసులు 9440811828, చిత్తూరు రూరల్స్ పరంగా 36 గొల్లపల్లె, అనంతాపురం, బీఎస్ఆర్ పేట, చింతలగుంట, దిగువమాసపల్లె, దొడ్డిపల్లె, గాండ్లపల్లె, కే చెర్లోపల్లె, కుర్చివేడు, మురకంబట్టు, ముత్తుకూరు, ఓబనపల్లె, పాచిగుంట, పత్రాంపల్లె, పూనేపల్లె, సిద్ధంపల్లె, టి.వేపనపల్లె, తాళంబేడు ప్రాంతాలవాసులు 9440811829 నంబరును సంప్రదించాలని వివరించారు.

బైకును ఢీకొన్న కారు

గంగవరం: పలమనేరు–బెంగళూరు జాతీయ రహదారిలో బాలాజీ భవన్ సమీపంలో కారు ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని కంచనపల్లె గ్రామానికి చెందిన వేద్రాద్రి(31) పెద్ద ఉగిణి గ్రామంలో అత్తింటి నుంచి బైక్‌పై స్వగ్రామానికి వెళ్తున్నాడు. రహదారిలోని బాలాజీ భవన్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని రాంగ్ రూట్‌లో వస్తున్న కారు ఢీకొంది. ఈ ఘటనలో వేదాద్రి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే కారును అక్కడే వదలి డ్రైవర్ పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108లో పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఘనంగా పలమనేరు ఉరుసు



పలమనేరు : పట్టణంలోని దండపల్లి రోడ్డు వద్ద వెలసిన హజరత్ గంజ్ షాహిద్ షావలి జలాలుద్దీన్ బాబా 75వ ఉరుసు మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి గంధం, ఖవ్వాలీ కార్యక్రమాలు జరిగాయి. పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులు హజరత్ సమాధికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నిర్వాహకులు బీడీ మస్తాన్, సర్వర్, హైదర్, ఖదీర్ పాల్గొన్నారు.

వలంటీర్లే ప్రభుత్వ సారథులు

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



వలంటీర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు అర్బన్: వలంటీర్లే ప్రభుత్వ సారథులన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద అన్నారు. చిత్తూరు నగరం 35, 36, 37, 38, 39, 40, 41, 42వ డివిజన్‌లో శనివారం వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. వలంటీర్లను సన్మానించి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని మార్గదర్శనం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలన్నారు. జరిగే సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు.

యాదమరిలో..

యాదమరి:ప్రభుత్వ పథకాలను వలంటీర్లు ప్రజల్లోకి తీసుకెళ్లే సారథులని ఎంపీపీ సురేష్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని సచివాలయాలలో వలంటీర్లను సన్మానించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ..వలంటీర్లను శాలువాలతో కప్పి సన్మానించారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరాజ్, వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్ రెడ్డి, దుర్వాసులు నాయుడు, మురళి పాల్గొన్నారు.

పూతలపట్టులో..

పూతలపట్టు: వలంటీర్లు బాధ్యతతో వ్యవహరించాలని ఎంపీడీఓ గౌరి అన్నారు. శనివారం పూతలపట్టు మండలంలోని యం.బండపల్లె సచివాలయంలో 11 మంది వలంటీర్లను సన్మానించారు. ఎంపీడీఓ మాట్లాడారు. ప్రతి 50 కుటుంబాలకు వలంటీర్లే సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్రాలన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించడంతో వలంటీర్లే ముందుండాలన్నారు. వారి పరిధికి మించిన వాటిని కార్యదర్శులు, మండల అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఉత్సాహంగా పనిచేసి ప్రభుత్వం ఆకాంక్షలకు తగ్గట్టు ప్రజలకు మేలు చేయాలన్నారు.



యాదమరిలో..



వలంటీర్ల సన్మాన కార్యక్రమంలో ఎంపీడీఓ గౌరి

గ్రామాల్లో కుటుంబ ఆరోగ్య సర్వే



నూనెగుండ్లపల్లెలో కుటుంబ ఆరోగ్య సర్వే చేస్తున్న సభ్యులు

బంగారుపాళెం: మండలంలోని వడ్డివానిచెరువు, నూనెగుండ్లపల్లె గ్రామాల్లో శనివారం జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. సిగ్మా రీసెర్చ్ కన్సల్టెన్సీ ఏజెన్సీ సభ్యులు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కుటుంబ నియంత్రణ, మాతా–శిశు సంరక్షణ, పోషణ, రక్తహీనత, వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించిన వివరాలతో పాటు నీరు, పారిశుధ్యం తదితర అంశాలపై సర్వే చేశారు. జిల్లా కో–ఆర్డినేటర్ గోవిందయ్య మాట్లాడుతూ, జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే ఆరో విడత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే నివేదికను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సంస్థకు అందజేస్తామన్నారు. ఈ సంస్థ మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ సంస్థకు అనుబంధమని తెలిపారు.మోహన్, జాంబవతి, ఉషా, మల్లిక పాల్గొన్నారు.

నేడు వేరుశనగ విత్తన కాయల పంపిణీ



విత్తన కాయలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

గుడిపాల: మండలంలోని వసంతాపురం రైతు భరోసా కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వేరుశనగ విత్తనకాయలను చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్టు వ్యవసాయాధికారి మాధవి తెలిపారు. 30 కేజీల వేరుశనగ బస్తా రూ.1476 గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సోమవారం మిగతా రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు విత్తన కాయలను పంపిణీ చేయనున్నట్టు చెప్పారు.

విత్తన కాయల పంపిణీ

చిత్తూరు రూరల్: ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు ఎంఎస్ బాబు నాయుడు కోరారు. చిత్తూరు మండలం పెరుమాళ్లకండ్రిగలో శనివారం వేరుశనగ విత్తన కాయలను రైతులకు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తగిన ప్రోత్సాహమే కాకుండా విత్తనాలతో పాటు పంట పండించేందుకు అవసరమైన ఆర్థికసాయాన్నీ ఇస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకులు సంపత్, బాబు, సాము, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజల్లోకి సంక్షేమ ఫలాలు

- మండల సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీ, ఎంపీపీ



విద్యాశాఖ పురోగతిని నివేదిస్తున్న ఎంఈఓ



సమావేశంలో పాల్గొన్న అధికారులు

చిత్తూరు రూరల్: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని జెడ్పీటీసీ ఎం.ఎస్‌బాబునాయుడు, ఎంపీపీ గీత కోరారు. శనివారం చిత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు తమ శాఖల వారీగా పురోగతిని నివేదించారు. అనంతరం ప్రజాప్రతినిధులు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. కరెంటు, పాఠశాలలు, రెవెన్యూ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాఘవేంద్ర వర్మ, ఎంఈఓ సెల్వరాజ్, ఏఎస్ఓ సౌందర్‌రాజన్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

● కల్యాణం..కమనీయం



స్వామివారి కల్యాణోత్సవం



హనుమంతు వాహనంపై ఊరేగుతున్న స్వామివారు

యాదమరి: ఇంద్రవరదుని వార్షిక బ్రహ్మోత్సవాలలో శనివారం సాయంత్రం భూదేవి శ్రీదేవి సమేత స్వామివారికి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉదయం దేవ దేవేరులకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజార్చన కైంకర్యాలు పూర్తి చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం ఉత్సవమూర్తిని శ్రీరాముని అవతారంలో అలంకరణ చేసి, హనుమంతు వాహనంపై కొలువు తీర్చి, పుర వీధులలో ఊరేగించారు. సాయంత్రం స్వామివారు నాచ్చియార్ తిరుక్కోళంలో మోహిని అవతారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కల్యాణోత్సవం అనంతరం స్వామి వారు గజ వాహనాన్ని అధిష్టించి పుర వీధుల్లో భక్తులను కటాక్షించారు. ఆలయ అర్చక వేదపండితులు, ఉభయదారులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



కాణిపాకం(యాదమరి):కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన పథకానికి శనివారం తెలంగాణ రాష్ట్రం నల్గొండకు చెందిన శ్రీనివాసులురెడ్డి రూ.లక్ష విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ వినయ్

ఐరాల: మండలంలో రెడ్డివారిపల్లె సమీపంలోని సెయింట్ స్టీఫెన్స్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో శనివారం కోలార్ వంశోదయ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో చిన్న పిల్లలకు, గర్భాశయ సమస్యలు, గ్యాస్ట్రిక్ , బీపీ, షుగర్ సంబంధించి మొత్తం 210 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో వంశోదయ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వినయ్, వైద్య సిబ్బంది, సెయింట్ స్టీఫెన్స్ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

విలువలతో వ్యక్తిత్వ వికాసం



ప్రశంసాపత్రాలు అందుకున్న చిన్నారులు

పలమనేరు : చిన్నతనం నుంచి విలువలపై అవగాహన పెంచుకుని పాటించడం ద్వారా వ్యక్తిత్వ వికాసం అలవడుతుందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడు పేర్కొన్నారు. సమితి ఆధ్వర్యంలో స్థానిక కళాక్షేత్రంలో ఈనెల 1 నుంచి విలువలపై విద్యార్థులకు ప్రారంభించిన వేసవి శిక్షణ శనివారంతో ముగిసింది. ఆయన మాట్లాడుతూ శిక్షణలో పిల్లలకు నీతికథలు, పద్యాలు, సూక్తులు, సంభాషణలు, ఆటల ద్వారా నీతి, విలువలను నేర్పినట్టు తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పిల్లలు పాటలు, సంభాషణల ద్వారా వినిపించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. సమితి కార్యదర్శి పుష్ప, జే శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖరయ్య, శివశంకర్‌రెడ్డి, సుదర్శనాచారి, గురు మూర్తి, సీతారామయ్య పాల్గొన్నారు.

'నగర వనం' సందర్శన



నగరవనాన్ని సందర్శిస్తున్న పీసీసీఎఫ్, కలెక్టర్, డీఎఫ్ఓ

చిత్తూరు కార్పొరేషన్: స్థానిక ఆర్వీఎస్ నగర్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న నగరవనాన్ని శనివారం పలువురు అధికారులు సందర్శించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో దాదాపు రూ.2 కోట్లతో వీటిని నిర్మిస్తున్నారు. ఆ శాఖ పీసీసీఎఫ్ మధుసూదనరెడ్డి, కలెక్టర్ షన్మోహన్, డీఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి నగరవనాన్ని పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులను డీఎఫ్ఓ అధికారులకు తెలియజేశారు. ప్రస్తుతం బోరు పనులు, నగరవనం ప్రారంభానికి కావాల్సిన పనులు ప్రారంభించామన్నారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో థామస్ కుమార్, డీఆర్వో స్వప్నకుమారి, ఎఫ్‌బీఓ రెడ్డిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ వైద్యం అందించడమే లక్ష్యం



తవణంపల్లె : ఎ.గొల్లపల్లెలో గర్భవతులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి



ఐరాల : వృద్ధుడికి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పూర్ణలత



గుడిపాల: శ్రీరంగంపల్లెలో..

తవణంపల్లె: పేదలందరికీ ఆయా గ్రామాలకు వెళ్లి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తవణంపల్లె వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఎ.గొల్లపల్లెలో 104 వైద్య శిబిరం నిర్వహించారు. 57 మంది రోగులతోపాటు గర్భవతులు, బీపీ, మధుమేహం వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భవతులు ఆసుపత్రిలో ప్రసవించడం తల్లీబిడ్డకు శ్రేయస్కరం అన్నారు. ఆరోగ్య కార్యకర్తలు సుబ్రమణ్యం రెడ్డి, నేత్రి, కళావతి, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, డీఈఓ విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు జమున, భారతి, వనజ పాల్గొన్నారు.

ఇరువారంలో 'ఫ్యామిలీ డాక్టర్'

ఐరాల: మండలంలోని ఇరువారంపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వైద్య శిబిరంలో వైద్యాధికారి పూర్ణలత గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్న పిల్లలకు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. మంచానికే పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని సలహాలు–సూచనలు ఇచ్చారు. పీహెచ్ఎస్ జీవకళ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

శ్రీరంగంపల్లెలో..

గుడిపాల: మండలంలోని శ్రీరంగంపల్లెలో వైద్యాధికారి డాక్టర్ పవన్‌కుమార్ 'ఫ్యామిలీ డాక్టర్' నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అలాగే మంచానికే పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి వైద్యపరీక్షలు చేశారు. వైద్య సిబ్బంది అన్నపూర్ణ, రిజ్వానా, భాస్కర్, ప్రవీణ్, శివగామి పాల్గొన్నారు.

హాస్టల్ పరిశీలన

పూతలపట్టు: మండలంలోని పి.కొత్తకోట వసతి గృహాన్ని ఎంపీడీఓ గౌరి శనివారం పరిశీలించారు. వార్డెన్, సిబ్బందితో మాట్లాడారు. హాస్టల్‌లో ప్రధానంగా పారిశుధ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వసతుల కల్పన విషయంలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి, ఉప సర్పంచ్ జ్యోతి, ఎంపీటీసీ యతీష్, కార్యదర్శి హేమలత, వార్డెన్ సురేష్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి

తవణంపల్లె: పెండింగ్ కేసులను త్వరిగతిన పరిష్కరించాలని చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి ఆదేశించారు. శనివారం సాయంత్రం తవణంపల్లె పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. చిత్తూరు రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి బదిలీ కావడంతో తూర్పు రూరల్ సీఐ గంగిరెడ్డిని ఇన్‌చార్జి సీఐగా నియమించినట్లు చెప్పారు.

ట్రాఫిక్ ఇన్‌చార్జ్ డీఎస్పీగా శ్రీనివాసమూర్తి

చిత్తూరు అర్బన్ : చిత్తూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్‌గా డీఎస్పీగా శ్రీనివాసమూర్తికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న తిప్పేస్వామి ఉద్యోగోన్నతిపై శ్రీకాకుళంకు బదిలీ అవడం విదితమే. శ్రీనివాసమూర్తి ప్రస్తుతం చిత్తూరు లా అండ్ ఆర్డర్ డీఎస్పీగా ఉన్నారు.

నేడు 'అర్జున తపస్సు'

గుడిపాల: మండలంలోని వసంతాపురంలో నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞంలో భాగంగా ఆదివారం 11గంటలకు 'అర్జున తపస్సు' నిర్వహిస్తున్నట్లు మహా భారత కమిటీ తెలియజేసింది. 31న దుర్యోధన వధ ఘట్టంతో మహాభారత యజ్ఞం ముగుస్తుందని పేర్కొంది.

In the Court of the Principal District Judge, Chittoor
O.E.P. No.12 of 2022
O.S.No. 1 of 2018

Between:
1.K.Dinakar Reddy ....Decree Holder
And :
1.G.Jagadeeswari
2 R.Purushotham ....Judgement Debtors

NOTICE UNDER ORDER 21 RULE 34 OF CPC

1.G.Jagadeeswari, W/o Ramachandra Mudali, Hindu, Aged about 80 years, House wife
2.R.Purushotham S/o Ramachandra Mudali, Hindu, aged about 44 years, Business
1 and 2 are r/at D.No.2-154, Jail Khana Steet,Mittoor, Chittoor Town and District.

Please taken notice that above E.P is posted for your appearance before the Hon'be District court, Chittoor on **21-06-2023** for execution of regular sale deed in terms of agreement over the schedule mentioned property, please be present on the said date at about 10.30 A.M either in person or through an advocate failing which the matter will be decided expate in your absence.

SCHEDULE

Chittoor District- Chittoor Sub District- Chittoor Municipality No.72- Chittoor Village Revenue Accounts land in Sy.No. 635/1A-Chittoor Town- Hussain Khan Street, Seg-2-Plot No.27-A-RCC House Municipal Door No.19-245 and vacant house site within the following
East: 30 feet Road West: Cheruvu Kaluva,North: Plot No.26-B,South: Plot No 27 B.
East to West 60 feet and North to South 17 feet Sqaure feet 1020 and in that house constructed in 35 x 17=595 sq.fts RCC constructed House, including with doors, doorframes, windows, shelf, roof, electricity service connection No.1022 along with deposit.
Hearing Date : 21-06-2023

Sd/-T.SIVANANDAM,
Advocate -Chittoor,
Cell No. 94405 92212